క్లుప్తంగా

రైల్వేలైన్‌కు బడ్జెట్ కేటాయించాలి

ఎదులాపురం: ఆదిలాబాద్- ఆర్మూర్ రైల్వే లైన్‌కు పూర్తిస్థాయి బడ్జెట్ కేటాయించాలని ఆదిలాబాద్- ఆర్మూర్ రైల్వేలైన్ సాధన కమిటీ నాయకులు నారాయణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో బుధవారం మాట్లాడారు. ఒకే సంవత్సరంలో ఆదిలాబాద్ ఆర్మూర్ రైల్వేలైన్ పూర్తి చేయాలని లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

క్యాంపు కార్యాలయ ప్రవేశానికి సర్వం సిద్ధం

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రవేశ కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. గురువారం ఉదయం 4 గంటలకు యజ్ఞ, యాగాది కార్యక్రమాలను నిర్వహించి కార్యాలయంలో ప్రవేశించనున్నట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వకులాభరణం ఆదినాథ్ తెలిపారు.

మహిళల రక్షణ కోసం షీటీం

గుడిహత్నూర్: మహిళలు, బాలికల రక్షణ కోసమే షీటీం పని చేస్తోందని షీ టీం మండల ఇన్‌చార్జి వాణిశ్రీ అన్నారు. మండలంలోని సీతాగోంది జెడ్పీఎస్‌ఎస్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహిళల హక్కులు, చట్టాల గురించి వివరించారు.

'టీఏను తొలగించండి'

నార్నూర్: విధుల్లో నిర్లక్ష్యం చేస్తున్న నార్నూర్ టీఏను తొలగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం డీఆర్‌డీవో కిషన్‌కు బీజేపీ నాయకుడు భిక్షపతి రాథోడ్ వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఏ విధులకు హాజరు కాకపోవడంతో జాబ్‌కార్డు ఉన్న కూలీలకు పని లేక నష్టపోతున్నారని తెలిపారు. గ్రామ సభలకు సైతం హాజరు కావడం లేదన్నారు. విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని డీఆర్‌డీవో హామీ ఇచ్చినట్లు తెలిపారు.

కౌలు రైతులకు అందని మద్దతు ధర

బోథ్: పత్తికి మద్దతు ధర దక్కక కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగెపు బొర్రన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పలు జిన్నింగ్‌ల్లో ఆయన పత్తి కొనుగోళ్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని కౌలు రైతులు సీసీఐకి పత్తి పంటను విక్రయించలేకపోతున్నారని, వెంటనే గుర్తింపు కార్డులు అందించాలన్నారు. సీసీఐకి అమ్మలేక తక్కువ ధరకు ప్రైవేట్ వ్యాపారస్తులకు అమ్ముకుంటున్నారని వాపోయారు.

ఆన్‌లైన్ మోసాలపై అవగాహన అవసరం

ఎదులాపురం: వృద్ధులు ఆన్‌లైన్ పేమెంట్ చెల్లింపులకు సంబంధించి అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ ఉమేందర్ అన్నారు. హెల్పేజ్ ఇండియా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని పెన్షనర్స్ సంఘ భవనంలో బుధవారం ఆన్‌లైన్ మోసాలపై వృద్ధులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, జిల్లా సమాఖ్య అధ్యక్షుడు దేవిదాస్, హెల్పేజ్ అడ్వకసీ ఆఫీసర్ శ్యామ్, వృద్ధుల సంక్షేమ శాఖ ఫీల్డ్ రిసోర్స్ ఆఫీసర్ పోశెట్టి, సత్యనారాయణ, నీలా కిషన్, శేషగిరి, భాస్కర్, రత్నయ్య, అప్సర్‌ఖాన్, రాంచందర్, కంది లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

చదువుపై దృష్టి పెట్టాలి

ఇంద్రవెల్లి: గిరిజనులు పిల్లల చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పెట్టాలని ఉట్నూర్ డీఎస్పీ నాగేందర్ గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని సమాక గ్రామపంచాయతీ పరిధిలోని పాటగూడ గ్రామాన్ని సందర్శించి కోలాం గిరిజనులకు అవగాహన కల్పించారు. గ్రామస్తులు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలన్నారు. ఈనెల 5న జిల్లా ఎస్పీ డి.ఉదయ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా దుప్పట్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ రామకృష్ణ, ఎస్సై దుబ్బాక సునీల్, గ్రామ పటేల్ లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బ్రహ్మోత్సవాలు

ఇచ్చోడ: మండల కేంద్రంలో బుధవారం సంతోషిమాత బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ 20వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాలను ప్రారంభించారు. ఉదయం 6 గంటలకు ప్రత్యేక పూజలు చేశారు. మహాభిషేకం నిర్వహించి అమ్మపాదుకలతో పల్లకిని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నిమ్మల మల్లేశ్‌రెడ్డి, అనురాజ్‌రెడ్డి, గుమ్మడి గోవర్ధన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులు తీసుకోవాలి

బేల: ప్రజాపాలన గ్రామసభల్లో ప్రతీ కుటుంబం నుంచి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ అన్నారు. బుధవారం బేల మండలంలోని కొబ్బాయి గ్రామంలో ప్రజాపా లన దరఖాస్తుల స్వీకరణపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్ కుమార్, సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఎంపీటీసీలు, తదితరు లు పాల్గొన్నారు.

సావిత్రీబాయి పూలే జయంతి

- నివాళులర్పించిన వివిధ సంఘాల నాయకులు


ఎదులాపురం: నివాళులర్పిస్తున్న సఖీ కేంద్రం సిబ్బంది

ఎదులాపురం: ప్రతి మహిళా సావిత్రీబాయి పూలే చూపినబాటలో నడవాలని సఖీ కేంద్రం నిర్వాహకులు యశోద అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని న్యాక్ శిక్షణ కేంద్రంలో సఖీ కేంద్రం, మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

డిగ్రీ కళాశాలలో..
జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపాల్ శ్రీనివాస్ నివాళులర్పించారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..
జిల్లా కేంద్రంలోని భీంపూర్ కేజీబీవీలో సెక్టోరియల్ అధికారి ఉదయ్‌శ్రీ, ఎంఈవో జయశీల, టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు సురేఖ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఆదిలాబాద్‌రూరల్: సావిత్రీబాయి పూలే జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని దళిత అభివృద్ధి శాఖ కార్యాలయ ఆవరణలో సావిత్రీబాయి పూలే, మహాత్మా జ్యోతిబా పూలే విగ్రహాలకు టీఎమ్మార్పీఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్, లింగంపల్లి ప్రసన్నకుమార్, జువాక నరసింహులు, తారా రవికుమార్, కల్లెపెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

- సావిత్రీబాయి పూలే జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్‌లు అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలో సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.

నేరడిగొండ: మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాటల పోటీలు, కవితలు, నాటికలు, ఉపన్యాస పోటీలు నిర్వహించి, బహుమతులు ప్రదానం చేశారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి అజ్మీర రజిత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: సావిత్రీబాయి పూలేను యువత ఆదర్శంగా తీసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్యాసుందర్ అన్నారు. బుధవారం కేజీబీవీ పాఠశాలలో ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కేజీబీవీ ఎస్‌వో మల్లిక టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు భూమన్న, కోశాధికారి సీహెచ్ విట్టల్ మండల కార్యదర్శి జ్ఞానోబా, బాపూరావు పాల్గొన్నారు.

తాంసి: తాంసి, భీంపూర్ మండలాలలోని పలు గ్రామాల్లో బుధవారం సావిత్రీబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. తాంసి మండల కేంద్రంలోని కళాశాలతో పాటు, కప్పర్ల పాఠశాలలో, గిరిగాం గ్రామాల్లో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. భీంపూర్‌లోని పిప్పల్‌కోటి పాఠశాలలో జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీడీవో శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, పాఠశాల హెచ్‌ఎం కిష్టన్న, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. భీం ఆర్మీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పరత్యాగ్ సందీప్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముఖడే ఉత్తం, జితేందర్, సోన్‌కాంబ్లే సూరజ్, జోందలే విజయ్, గజానంద్, సంజీవ్, ప్రశాంత్, నవీన్, భాస్కర్, దిలీప్ పాల్గొన్నారు.

బోథ్: సొనాలలోని అంబేద్కర్ సంఘం నాయకులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు భగత్ ప్రవీణ్, నరేశ్, బత్తుల రమేశ్, సొన్న హరీష్, లంక లలిత, అమృత్‌రావ్, సోమన్న, రాజారాం, దినేష్, సాయిచరణ్ పాల్గొన్నారు. మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు నివాళులర్పించారు.

జైనథ్: మండలంలోని బస్‌స్టాండ్ సమీపంలో సావిత్రీబాయి చిత్రపటం వద్ద మాలీ సంక్షేమ సంఘం, బీజేపీ నాయకులు నివాళులర్పించారు. మేడిగూడ జెడ్పీ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి జయంతి ని నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు వసుధ, నాందేవ్, కృష్ణమూర్తి, పెంటపర్తి ఊశన్న, ఆనంద్ పాల్గొన్నారు.

నార్నూర్: మండల కేంద్రంలోని ఏకలవ్య ఆదర్శ పాఠశాలలో నివాళులర్పించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీరాములు, అధ్యాపకులు మహేందర్, ఆర్ సంతోష్, సౌజన్య, అఖిల, స్వరూపా, నాగలక్ష్మి, సురేశ్ పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. మహిళా ఉపాధ్యాయులను విద్యార్థులు, ఉపాధ్యాయులు సన్మానించారు.

ఉట్నూర్‌రూరల్: సావిత్రీబాయి పూలే జయంతిని ఆయా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. గిరిజన సంక్షేమ జూనియర్ రెసిడెన్షియల్ కళాశాలలో టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు కాంబ్లే ప్రజ్ఞశీల్, కళాశాల ప్రిన్సిపాల్ సుమలత, పూలే, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు సావిత్రీబాయి పూలే చిత్రపటానికి నివాళులర్పించారు.

తలమడుగు: సావిత్రీబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని హెచ్‌ఎం వెంకట్‌రావు, బ్లూ భీం యూత్ అధ్యక్షుడు ప్రేమేందర్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట సావిత్రీబాయి పూలే జయంతిని నిర్వహించారు. తలమడుగు జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాల విద్యార్థులు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ నేతుల గంగన్న, దీలిప్, వసీం, నిఖిల్ రెడ్డి, శేఖర్, ప్రశాంత్ రాజు, సందీప్, జైపాల్, వంశీ పాల్గొన్నారు.


ఇంద్రవెల్లి: నివాళులర్పిస్తున్న నాయకులు


జైనథ్: నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు


బోథ్: నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ స్వర్ణలత


ఇచ్చోడ: సన్మానిస్తున్న ఉపాధ్యాయులు


తాంసి: కప్పర్ల పాఠశాలలో..


ఆదిలాబాద్‌రూరల్: నివాళులర్పిస్తున్న నాయకులు

ఉప ముఖ్యమంత్రిని కలిసిన మెస్రం వంశీయులు


ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసిన మెస్రం వంశీయులు

ఇంద్రవెల్లి: ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్‌తో కలిసి బుధవారం రాత్రి హైదరాబాద్‌లోని సెక్రటేరియట్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. నాగోబా జాతర నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని కోరారు. నాగోబా ఆలయ పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్, మెస్రం కోసేరావ్, చిన్ను పటేల్, దాదారావ్, ఆనంద్‌రావ్, తుకారం, జంగు, నాగ్‌నాథ్ ఉన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు

ఆదిలాబాద్: ప్రతిఒక్కరికీ రాముని ఆశీర్వాదం ఉండాలని దళితమోర్చా పట్టణ అధ్యక్షుడు దీకొండ హనుమాన్ అన్నారు. అయోధ్య రామ జన్మభూమి దేవాలయంలో అక్షింతలను బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని 32వ వార్డులో గల ధన్‌గర్‌గల్లి, స్వీపర్ కాలనీ, సొనార్ గల్లీలో ఇంటింటికీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు ప్రశాంత్, కిరణ్, నంద్‌రాజ్, మహేష్, శంకర్, రాజేష్, దీపక్, తదితరులు పాల్గొన్నారు.

తాంసి: అయోధ్య అక్షింతలను ఊరేగింపుగా మండలంలోని కప్పర్ల గ్రామానికి తీసుకువచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని రామలింగేశ్వర ఆలయంలో పూజలు చేసి గ్రామస్తులు గ్రామానికి తీసుకెళ్లారు. మహిళలు మంగళ హారతులతో ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో సర్పంచ్ సదానంద్, బీజేపీ యువమోర్చా మండల అధ్యక్షుడు చంద్రకిరణ్, వీడీసీ అధ్యక్షుడు మహేందర్, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

మంత్రులను కలిసిన నరేష్ జాదవ్

కైలాస్‌నగర్: ఏఐసీసీ సభ్యుడు నరేష్ జాదవ్ బుధవారం రాష్ట్ర మంత్రులు దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబులను మర్యాద పూర్వకంగా కలిశారు. వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కొనసాగుతున్న 'ప్రజాపాలన'

సిరికొండ: కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనా గ్రామసభలు మండలంలో కొనసాగుతున్నాయి. బుధవారం మండలంలోని నేరడిగొండ(జీ) గ్రామ పంచాయతీలో ప్రజాపాలన గ్రామ సభ ఎంపీడీవో సురేశ్ అధ్యక్షతన నిర్వహించారు. ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. సర్పంచ్, ఎంపీటీసీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ప్రజాపాలన కొనసాగుతోంది. బుధవారం మండలంలోని ఏమాయికుంట, దేవాపూర్, పిట్టబోంగరం గ్రామాల్లో ప్రజల నుంచి అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో పుష్పలత, సర్పంచ్‌లు జాదవ్ లఖన్, వెట్టి గంగా జాకేశ్వర్, ఎంపీవో సంతోష్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నేరడిగొండ: మండలంలోని నాగమల్యాల్, పీచర, వడూర్, కుంటాల(కె), వెంకటాపూర్, వాగ్దారి గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. తహసీల్దార్ సంతోష్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మణ్‌లు మాట్లాడారు. ప్రతిఒక్కరూ అభయహస్తం దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో శోభన, ఈజీఎస్ ఏపీవో వసంత్‌రావు, ఎంఈవో భూమారెడ్డి, ట్రాన్స్‌కో ఏఈ నాగేంద్ర ప్రసాద్, సర్పంచులు పాల్గొన్నారు.


నేరడిగొండ: దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

తలమడుగు: మండలంలోని కుచులాపూర్, లింగి, కజ్జర్ల, గ్రామాల్లో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. గ్రామసభలు నిర్వహించి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందన్నారు. తహసీల్దార్ రాజ్‌మోహన్, సర్పంచ్‌లు మెట్టి వెంకటమ్మ కిరణ్‌కుమార్, దేవ్‌రావు ప్రభ, ఎంపీటీసీ గోదావరి కమలాకర్, డిప్యూటీ తహసీల్దార్ ప్రభాకర్, పాచ్చన్న పాల్గొన్నారు.

బోథ్: మండల కేంద్రంతో పాటు సాకెర, కౌఠ(బి) గ్రామాల్లో బుధవారం ప్రజాపాలన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. తహసీల్దార్ సుభాష్ చందర్, ఎంపీడీవో సుశీల్ రెడ్డి, ఎంపీవో జీవన్ రెడ్డిలు దరఖాస్తులను స్వీకరించారు. కొన్ని జిరాక్స్ సెంటర్‌లో రూ.5కు దరఖాస్తులను విక్రయించారు.


సిరికొండ: గ్రామసభలో పాల్గొన్న ఎంపీడీవో సురేశ్


తలమండుగు: లింగి గ్రామంలో..

ప్రజల మేలు కోసం పనిచేయాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌రూరల్: అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రజల మేలు కోసం పనిచేయాలని, లేదంటే వారికి పుట్టగతులుండవని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. ఆదిలాబాద్‌రూరల్ మండలంలోని తంతోలి గ్రామంలో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా లబ్ధిదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దిలీప్ కుమార్, విద్యుత్ శాఖ ఏఈ తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ ఫలాలు
జైనథ్: అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి చేస్తామని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల వేళ మాత్రమే రాజకీయాలు చేయాలని, ఎన్నికల తరువాత ప్రజాసంక్షేమమే ఏకైక ధ్యేయంగా ముందుకుపోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో గాజనన్ రావ్, సర్పంచ్ దుమాల దేవన్న, ఎంపీటీసీ కొడిచర్ల సుదర్శన్, ఉప సర్పంచ్ రాకేష్‌రెడ్డి, భోయర్ విజ య్, కట్కం రాందాస్, రమేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి
ఆదిలాబాద్: ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు దొంతుల ప్రవీణ్, అనిల్, గీతేష్, గోపాల్, షాహిస్తా, శ్రీకాంత్, శివప్రసాద్, రమణ, దత్తాత్రి, చిరంజీవి, చేతన్, ప్రశాంత్, రాంప్రసాద్, రేష్మా, రాధిక, హారిక పాల్గొన్నారు.


దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

మేరు కులస్తులకు అండగా ఉంటాం
ఆదిలాబాద్: మేరు కులస్తులకు అండగా ఉంటామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మేరు సంఘం పట్టణ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి బుధవారం హాజరయ్యారు. కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, పిల్లి కిషన్ పశుల ప్రతాప్, నర్ర నవీన్ యాదవ్ జక్కుల శ్రీనివాస్, ప్రభాకర్ స్వామి పాల్గొన్నారు.

సమాచారం

నోట్‌బుక్స్ పంపిణీ
ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రంలోని దివ్యాంగ విద్యార్థుల ప్రత్యేక వికాసం పాఠశాలలో రాణి దుర్గవతి మహిళా ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం దివ్యాంగ విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. సంఘం అధ్యక్షురాలు గోడం జంగుబాయి, సంఘం కార్యదర్శి కుర్సెంగా గంగామణి, కార్యదర్శి మెస్రం కమల, కుంరం అనసూయ, అనక రాంబాయి, ఆత్రం తుల్సీబాయిలు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ
బోథ్: మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో బుధవారం ఉపాధ్యాయ సంఘం టీయూటీఎఫ్ నూతన క్యాలెండర్‌ను ఎంపీడీవో సుశీల్ రెడ్డి బుధవారం ఆవిష్కరించారు. బోథ్ మండల అధ్యక్షులు బైరి సతీష్ కుమార్, అప్పాల శ్రీనివాస్ రెడ్డి, సురేశ్ వైద్య, మధుసూదన్ రెడ్డి, రాజేశ్వర్, మోహన్ రెడ్డి, రమేశ్ చందర్, గంగాసాగర్ పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం
బోథ్: మండలంలోని దేవుల్‌నాయక్‌తండా గ్రామంలో జగదాంబ దేవి ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

టీషర్టుల అందజేత
బోథ్: బోథ్ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొంటున్న గోల్డెన్ ఈగల్స్ జట్టుకు స్థానిక నాయకుడు కట్ట భూమేష్ టీషర్టులను బుధవారం జట్టు సభ్యులకు అందజేశాడు. గ్రామీణ ప్రాంతాల్లోని ఆటగాళ్ల ప్రతిభ వెలికి తీయడానికి బీపీఎల్ ఉపయోగపడుతుందని అన్నారు.

కార్యవర్గం ఎన్నిక
బోథ్: మండలంలోని కుచులాపూర్ గ్రామంలో రెడ్డిక యూత్ కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బేతం సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా అల్లం మనోహర్ రెడ్డి, సూర్గుల పెద్ద చిన్నయ్య, ప్రధాన కార్యదర్శిగా గోదల రాంచందర్ రెడ్డి, కోశాధికారిగా బిర్లాబొంది భోజారెడ్డి, కీసర్ల గంగారెడ్డి, సభ్యులుగా చంద్రమోహన్ రెడ్డి, గణేష్, వినోద్, అరుణ్ రెడ్డిలను ఎన్నుకున్నారు.

సీహెచ్‌సీలో కుటుంబనియంత్రణ ఆపరేషన్లు
బోథ్: మండల కేంద్రంలోని సీహెచ్‌సీలో బుధవారం కుటుంబ నియంత్రణ చికిత్సలు చేసినట్లు సూపరింటెండెంట్ రాజనాల రవీంద్రప్రసాద్ తెలిపారు. మొత్తం 10 మందికి కుటుంబ నియంత్రణ చికిత్స చేసినట్లు పేర్కొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన జాన్సన్‌నాయక్
ఉట్నూర్‌రూరల్: నూతన సంవత్సరం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను బుధవారం బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భుక్య జాన్సన్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నేడు ప్రజాపాలన గ్రామసభలు
నేరడిగొండ: మండలంలోని చిన్నబుగ్గారం, రోల్‌మామడ గ్రామాల్లో గురువారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ సంతోష్ రెడ్డి, ఇన్‌చార్జి ఎంపీడీవో లక్ష్మణ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

బాలలకు రక్షణ కల్పించేందుకు కృషి చేయాలి
బేల: బాలలకు రక్షణ కల్పించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బాలల సంరక్షణ జిల్లా అధికారి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. బేల మండలంలోని చప్రాల, బేల, వడగూడలో ఆపరేషన్ స్మైల్ బృందంతో కలిసి పర్యటించారు. బడిఈడు పిల్లలను గుర్తించి చదువు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, మహిత స్వచ్ఛంద సంస్థ జిల్లా సమన్వయకర్త శ్రీకాంత్, చైల్డ్ లైన్ సమన్వయకర్త సతీష్, రాకేశ్, సంజీవ్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వివేకానంద చౌక్ పనులు పూర్తి చేయాలి

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని వివేకానంద కూడలి నిర్మాణంలో మిగిలిన పనులు పూర్తి చేయాలని యువజన సంఘాల ప్రతినిధులు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు వినతిపత్రం అందజేశారు. యువజన సంఘాల సమితి జిల్లా అధ్యక్షుడు బాలశంకర్ కృష్ణ మాట్లాడుతూ.. ఈనెల 12న స్వామి వివేకానంద జయంతి నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కోడ్ ఉండడం వలన గ్రిల్లింగ్ స్టాండ్, సెంట్రల్ లైటింగ్, ఎల్లోజిన్ లైట్స్ వంటి పనులు మధ్యలోనే ఆగిపోయాయన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ శైలజకు కూడా వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో యువజన సంఘాల సమితి పట్టణ అధ్యక్షుడు ఊరే గణేష్, బ్రహ్మరౌతు గణేష్, నవీన్ రెడ్డి, శ్రీకాంత్, నిఖిల్, సామల ప్రశాంత్, రాణా ప్రతాప్, పసుపుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్‌ను అరెస్ట్ చేయాలి

కైలాస్‌నగర్: దళిత యువకుడిపై హత్యయత్నం చేయించిన మున్సిపల్ కౌన్సిలర్ ఉష్కం రఘుపతిని తక్షణమే అరెస్ట్ చేయాలని అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం ఆ సమితి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యాలయం ఎదుట గల రోడ్డుపై బైఠాయించి గంట పాటు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మావల గ్రామానికి చెందిన ఎంబడి వంశీ అనే దళిత యువకుడిపై హత్యయత్నం చేయించిన కేసులో ఏ1 ముద్దాయిగా ఉన్న కౌన్సిలర్‌ను ఇప్పటి వరకు అ రెస్ట్ చేయకపోవడం విచారకరమన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్యామలా దేవీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సమితి బాధ్యులు, వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

'లంబడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలి'

ఇచ్చోడ: లంబడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని తుడుందెబ్బ రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షుడు గొడం గణేష్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఆదివాసీనగర్‌లో సావిత్రీబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈనెల 31 వరకు జిల్లా వ్యాప్తంగా మండల కమిటీలను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. భూములకు హక్కు పత్రాలు ఇవ్వాలని, నిరుద్యోగ సమస్యలు, ఏజెన్సీ గ్రామాల్లో 29 శాఖలను అనుసంధానం చేసే జీవో 03ని చట్టం చేయాలని ఫిబ్రవరి 5న ఐటీడీఏ ఉట్నూర్‌లో మహాధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉయికే సుదర్శన్, కొడప నగేశ్, పుర్కబాపురావు, నైతం రమేశ్, దుర్వ విశ్వశ్‌రావు పాల్గొన్నారు.

అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ రద్దు చేయాలి

ఆదిలాబాద్‌రూరల్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్‌ను రద్దు చేయాలని అడహక్ కమిటీకి పలువురు సభ్యులు ఫిర్యాదు చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని అశోక బుద్ధ విహార్‌లో అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ ఎన్నికల అడహక్ కమిటీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. జనరల్ బాడీ సమావేశంలో చర్చించకుండా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కదన్నారు. అంబేద్కర్ అసోసియేషన్ అడహక్ కమిటీ గౌరవ అధ్యక్షుడు రగునాథ్ పవర్, దుర్గం శేఖర్, ప్రధాన కార్యదర్శి అనిల్ స్వాదే, దయానంద్ కాంంబ్లే, గుల్సన్ బన్సొడేకు వినతిపత్రం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు భీం రావు వాఘ్మారే, భరత్ వాఘ్మరే, శోభబాయి తుళజాపురే, నాందేవ్ కాక్కడే, రాంచందర్ మహాత్మా, బాబు గజబారే, గంగారాం బోరెకర్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.